ఆరేడువందల వరకు గడపలు వున్న ఆ వూళ్ళో ఎక్కువ మంది కూలి నాలి మీద ఆధారపడి బ్రతుకుతున్నవారే. నిజాము పాలన ఎన్నో ఏండ్ల క్రితం అంతమైనా వాళ్ళ ప్రతినిధులు, రామిరెడ్డి పటేలు, రంగారావు దొర ఇంకా బ్రతికే వున్నారు.

# దేవుని భూమి



ఎంతో పెద్ద గుడిని కట్టించగలిగిన ఆ పెద్దమనుషులు బడిని గురించి పట్టించుకోకపోవడం వల్ల ఆ వూరికి హైస్కూలు కూడ రాలేకపోయింది. అందుకనే ఆ వూరి బాలురు ఏడవ తరగతి కంటే ఎక్కువ చదవలేక పోతున్నారు. రావుగారి పిల్లలు, పటేలు పిల్లలు మాత్రమే పట్టణంలో చదువుతున్నారు.

రహదారి నుంచి వూళ్ళోకి రోడ్డులేదు. బస్సు రాదు. వున్న బండ్లబాట కూడ సరిగ లేని కారణాన ప్రభుత్వ అధికారు లెవ్వరు ఆ వూరికి రానేరారు.

ప్రభుత్వం మిగులు భూములను హరిజనులకు పంచాలంటుంది. ఆ వూళ్ళో ముప్పది ఎకరాల బంచరాయి రోడ్డు ప్రక్కమ్మటే ఉంది. దాని మరో ప్రక్కన పాడుపడ్డ దేవాలయము. చుట్టూర తాడి చెట్లు. "ఆ భూమి దున్నుకుంటాము" అంటున్నారు ఆ గ్రామ హరిజనులు. "అబ్బె—వీలులేదు అంటున్నారు" దొర, పటేలు, ఇతర భూస్వాములు.

"ఏదో ఓట్లకోసం కాని లేకపోతే వాళ్ళకెందు కివ్వాలంట" పటేలు.

"భూమి నిస్తే ఓట్లు వేస్తారా! ఎవరు ఆరోజు కల్లు, సారకిస్తే వానికే" దొర.

"అయినా బంగారంలాంటి ఈ భూమిని వాళ్లకు ఇవ్వడం ఏమిటి. ఏ సావుళ్ళో చూపిస్తే పోలే" పటేలు.

"సొల్లు లేవు, వల్లకాడు లేదు. అసలు వాళ్ళకు భూమెందుకంటా. గొడ్డుగోదా లేని సన్నాసులూ, వాళ్ళేమి పండించి చస్తారూ? ఒక వేళ ప్రభుత్వం ఇచ్చినా, ఎన్నాళ్లు! మళ్ళీ ఏ నొప్పికో, ఏ రోగానికో లేదా పెళ్ళికో-కాకుంటే తాగుడుకో కుదువ పెట్టరూ. ఆ తర్వాత తీసుకున్న డబ్బు కట్టలేక మళ్ళీ మనకు అనటగట్ట మానరు"

బంచరాయి చెలకలో హరిజనులు చెట్లు కొడుతున్నారని తెలిసి ఆపడానికి వెళుతున్నారీ మహానుభావులు. వారి వెనక వూళ్ళో జనాన్ని కులాలవారిగా లేపుకొస్తున్నాడు మస్కూరి మాదన్న.

"భూమిలేని పేదవాళ్ళకు మిగులుభూమిని పంచాలి అనే కదా ప్రభుత్వము ప్రకటించింది. పేదవాళ్ళు అన్ని కులాలలోనూ ఉన్నారు. మరి వాళ్ళ మాటేమిటి. వీళ్ళకూ భూమి కావాలి". రామిరెడ్డి చెపుతూ పోతున్నాడు. రంగారావు హఠాత్తుగ ఆగి. రామిరెడ్డిని రెక్కపట్టి దగ్గరకి లాక్కొని "ఈ మాట అక్కడ

"నీ ఓటు పాడుగాను. నీకు ఎన్ని ఓట్లు కావాలో నా మీద వదిలిపెట్టు నేను చూసుకుంటా. ముందు ఈ భూమిని ఎవ్వరి పాలు కాకుండా చూడు. రోడ్డుప్రక్కల భూమి ముందు ముందు




వాళ్ళు ముందు అనేవుగట్టి. వాళ్ళూ మాకూ కావాలని కూర్చొంటారు."

"అందరికీ కాస్త కాస్త యిప్పిస్తే రేపు పంచాయతీ ఎన్నికల్లో నాకు తప్పక ఓటు వేస్తారూ అని-" రామిరెడ్డి.

ధర వలుకుద్ది. రేపు మన పిల్లలకు ఏ ఉద్యోగము దొరక్కపోతే ఏదైనా ఇండస్ట్రీ. ఆఖరికి కోళ్ళఫారమైనా పెట్టొచ్చు. లేదా కొన్నాళ్ళాగి ప్లాట్స్ చేసి అమ్మితే పైసలే పైసలు" కర్ణం తన ప్లాను బయటపెట్టక తప్పలేదు.

"ఇదిగో రామిరెడ్డీ. ఎన్నికల్లో నిన్ను గెలిపించే భారం నాది ఈ విషయంలో నా మాట కొనను. నేను అన్నీ చూసుకుంటా." "సరేనదా" అంటూ ఇద్దరూ బంచరాయి చెలకవైపు నడిచారు.

అప్పటివరకే ఇంటికో మనిషి చొప్పున దాదాపు అరవై మందిదాక హరిజనులు చెట్లు కొడుతున్నారు. వాళ్ళ పిల్లలు.ముసలి వాండ్లు ఆ చెత్తనంత ఒక్కచోటికి చేరుస్తున్నారు. వాళ్ళ ఆడ వాళ్ళు సద్ది గంపలతో వచ్చి. వాటిని గెట్లమీద పెట్టి చెత్త కుప్పలకు నిప్పంటిస్తున్నారు.

కరణం. రామిరెడ్డి ఇద్దరు గెట్టు చేరేసరికి మస్కూరి వూరందరిని లేపుకొచ్చాడు. అందరు గెట్టుమీద నిలుచున్నారు. అంతవరకు చెత్తను కూడేస్తున్న ముసలివాళ్ళు కరణానికి.రామిరెడ్డికి నెత్తి రుమాళ్ళుతీసి దోసిలి పట్టుకొని వంగి దండంపెట్టారు.

"ఏం పాపిగ. ఎవరిని అడిగి ఈ భూమిలో చెట్లు గొడుతుండ్రు" దొర.

"అదేంది దొర. అందరి కెరుకనాయె. రామిరెడ్డి పటేలు గూడ దున్నుకొమ్మనే."

"మా గోపాల్-అదే రాజిగాని కొడుకు పట్నంలో హాస్టల్లో చదువుకుంటాడు. ఆడు తహశీలు దొరను అడిగి వచ్చిండట" అంటూ అందరిలోకెల్ల పెద్దవాడు మల్లయ్య నసిగాడు.

"పటేలు దున్నుకొమ్మనడం. మీరు దున్నటం. మరి ఆ తహశీలు దొరేమన్న పట్టా యిచ్చిండ. ముందు అందర్ని పని ఆపి ఇక్కడకు రమ్మను."

"మంచిది దొర. అరే ఓరి లింగయ్య. రంగయ్య. లచ్చయ్య. ఆ పూర్రి వాని పని ఆ పుర్రి. అందరు యిటు రాండ్రి. దొర ఏదో చెపుతాడట" అని అందరినిపిలిచాడు మల్లయ్య.

అందరు వచ్చాక "ఏడి ఆ రాజుగాడి కొడుకెక్కడ" కరణం.

"ఆడు సమితి ప్రెసిడెంటును కలిసొస్తానని పోయిండు. యింకా రాలేదు" మల్లయ్య.

"ఆ ప్రెసిడెంటు మిమ్మల్ని. ఈ వూర్ని అమ్మే బాపతు. ఆయన మీకేమి ఒరగ పెడతాండ్రా సన్నాసుల్లార. రేపు ఎలక్షన్స్ వస్తున్నాయని ఓ ఎత్తు వేశాడంతే" దొర.

"అయినా తరతరాలనుండి ఈ గడ్డంతా ఎవ్వరు సాలు పెట్టలేదు. కొండ్ర ఎయ్యనూలేమ. ఇయ్యాల్లా మీరు గొసిపెట్టినార్రి దీన్ని దున్నడానికి".

కుడిచేత్తో కొంగుపట్టుకుని ఎడమచేతితో వాళ్ళను. భూమిని చూపిస్తూ వెటకారం నిండిన గొంతుతో అంటున్నాడు దొర.

"మంత్రులొచ్చినప్పుడు ఏదో మాట్లాడుతుంటారు. మన వాళ్ళు వాళ్ళ తోక పట్టుకుని గోదావరి ఈదుతాం అంటారు" రామిరెడ్డి.

"చెప్పరేమిరా-మీ వూరందరికీ ఇష్టమేనా వీళ్ళు దీనిని దున్నుకోవడానికి" కరణం అందరిని గద్దిస్తూ ప్రశ్నించాడు. నెత్తిన వున్న గొంగళిని వంకలోకి మార్చుకొని పొడుగాటి కర్రను ఆసరాగ పెట్టుకొని" గొర్రె జీవాలు అటుఇటు తిరిగొచ్చి కాస్త నిలబడకుండా ఊరి పక్కన వున్న ఈ కాసింత భూమిని మీరు దున్నుకుంటే ఎట్లైది మరి మేమెటు పోవాలి" అంటూ అడిగాడు వూరి పెద్దగొల్ల బీరప్ప.


"అవును — అవును ఈ మాట నిజం. పొలం తిరిగొచ్చి పశువులు పొద్దుగూకంగ కాసింత సేపు నిలబడడానికి జాగ లేక పోతే ఎట్లా" అన్నారు రైతులు.

చాకలి చౌడు కోసం. కుమ్మరి మన్ను కోసం ఊరన్న

## మూలం

ప్రమదను

ప్రమిదంటే ఏం పోయింది?
వత్తివేసి వెలిగిస్తే
దీపమౌతుంది గనక !



దాన్నుండి ఎన్నెన్నో దీపాల తరాలు
పుట్టుకొస్తాయి గనక ! !
దీపమేకదా మూలం
దీపం ముట్టించేందుకైనా
వెలుగిచ్చేందుకైనా
నేడి పుట్టించేందుకైనా
ప్రతి యింటి భారతంలో
చిచ్చు పెట్టేందుకైనా.

—దేవరాజు కృష్ణ



ప్పుడు కొంత భూమన్న ఖాళీగా ఉండాలన్నారు.

అప్పుడెవొచ్చిన ఆ ఊరి పూజారి.

"ఇక దేవాలయం ఎన్నాళ్ళు అలా పాడుపడి వుంటుంది. దానికి మోక్షంలేదా! ఏదో ఆ దేవుడి పేర ఈ భూమిని పటా చేయిసే ఎవ్వరన్న మహానుభావులు సేవియ్యం చేసిపెడితే. గ్రామ ప్రజల తరపున ఇంత దీపారాధన చెయ్యొచ్చు. ఈవిషయం కూడ కాస్త ఆలోచించండి" అని ఓ దమ్ము నశ్యం పీల్చి. నశ్యం అంటిన వేళ్ళను త్తరీయానికి తుడుచుకొన్నాడు.

అన్నీ విన్న కిరణం. పటేలు గున గున మాట్లాడుకొని

"ఏది ఏమైనా పూజారి చెప్పినది వినదగ్గది. మనమందరం తగు ఏర్పాట్లు చెయ్యవలిసింది గూడ. ఏమంటారు" అందరి వైపు చూస్తూ.

"మేము మాత్రం ఎలా కాదంటాము. దేవుడికి దీపారాధన వద్దంటామా" అన్నారు అందరు.

హరిజనులు తప్ప మిగతా కులాలవాళ్ళు అందరు సరేనని. ఆ భూమిని దున్నవద్దని హరిజనులకు మరి మరి చెప్పి వెళ్ళి పోయారు.

ఏంచేయాలో తట్టక కాలుతున్న కుప్పలను. వాటిని ఎగ దోస్తున్న పిల్లలను చూస్తూ నిలుచున్నారు.

*     *     *

హరిజనులు భూమిని దున్నారు.

హరిజనులు దున్నిన నాగలి చాలులో ఓ దేవుడి విగ్రహం బయటపడింది.

ఆ విగ్రహం దగ్గర పూనకం వచ్చిన స్త్రీ కొలుపు చెప్పు తోంది. ఆమె చుట్టూరా జనం.

"ఈ భూమి దేవుడిదని. అందుకని తరతరాల నుండి దీన్ని ఎవ్వరూ ఆక్రమించలేకపోయారని. ఒకవేళ ఎవ్వరైనా అలాంటి ప్రయత్నం చేస్తే దానిఫలితం తీవ్రంగావుంటుంది" అని పూనకం వచ్చిన అమ్మవారు చెప్పింది. ఆ మాటలనే దొరగారు వూరంత చాటింపు చేయించాడు.

రకరకాల మాటలమధ్య అంతుపట్టని అనుమానాల మధ్య ఆ దినం గడిచింది.

అర్ధరాత్రి దాటాక హరిజనవాడ తగలబడుతున్న మంటలు. తట్ట. బుట్ట చంటి పిల్లల్ని చంకనెత్తుకొని. ముదుసలి వాళ్ళ రెక్కలు పట్టుకుని గుడిసెల్లో నుండి బయటపడి తమ సర్వస్వం మంటల పాలై పోతుంటే చూస్తూ ఏడుస్తున్నారు.

అన్నీ పూరి గుడిసెలే. అందరు నిద్ర నుంచి లేచి. తాడు. బొక్కెన అనేలోపలనే మంటలు అంటుకున్నవి.

ఎన్ని ప్రయత్నాలు చేసినా మంటలు అదుపులోకి రావటం లేదు.

కోడి పిల్లలు. మేక పిల్లలు మొదలైన వాళ్ళ ఆస్తి అంతా క్షణంలో బూడిద అయింది. వూళ్ళో వాళ్ళందరు మంటల్ని ఆపే ప్రయత్నం ఎంతో చేశారు కాని ఆపలేకపోయారు.

హరిజనవాడ పూర్తిగా తగలబడిపోయింది! దొర పటేలు కర్మ సిద్ధాంతాన్ని విప్పి చెప్పుతున్నాడు. దేవుడు భూమిని. దేవతా విగ్రహాన్ని కదల దున్నినందుకే హరిజనవాడ తగలబడ్డదని పూజారి అన్నప్పుడు "ఔను" అన్నాడు దొర "నిన్న కొలుపులో చెప్పినది నిజమైనది" అన్నాడు పటేలు.

"కాదు అంతా అబద్ధం" గోపాలం అరిచినప్పుడు జనం అంతా అతనివైపు. అతని చూపుడువేలు వైపు చూస్తున్నారు.


కేశవర్ధిని...

పొడవయిన, ఒత్తయిన శిరోజాలకి తరతరాల రహస్యం



పోషణ నిచ్చే కేశవర్ధిని తలనూనె

అందగత్తెలందరూ తమ ఆకర్షణీయమైన శిరోజాల సౌందర్య రహస్యం తరతరాలకి అందచేశారు.

కొద్దిచుక్కల కేశవర్ధినిని ఒక చెంచాడు కొబ్బరినూనెలో కలిపి శిరోజాలకి రోజు రెండుసార్లు బాగా రాస్తే అవి ఎంతో అందంగా, ఒత్తుగా, పొడవుగా, నల్లగా, నిగనిగ లాడుతూ ఆరోగ్యంగా పెరుగుతాయి.

ఈ రోజునే కేశవర్ధిని కొనండి.

ఆరునెలలలోనే అందమైన శిరోజాలు పొందండి.




కేశవర్ధిని
తలనూనె

కేశవర్ధిని ప్రోడక్స్ (మద్రాసు)
మద్రాసు-600 092

OBM 8473 TG